www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 9, ఏప్రిల్ 2025 పేజీలు: 04



# సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

## • దళితుల ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్, అధికారులు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 8:** ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కొత్తకోట మండల పరిధిలోని ముమ్మాల్లపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అదే గ్రామానికి చెందిన అడ్డాకుల చరమందా, లక్ష్మి గృహాన్ని సందర్శించి, వారికి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న సన్నబియ్యం అందిందా లేదా అని ఆరా తీశారు. అప్పటికే సన్న బియ్యం తీసుకున్నామని సదరు కుటుంబ సభ్యులు బదులిచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి మిగతా 2లో..





# అభివృద్ధిని చూసి ఓర్వలేక..

- ఇష్టానుసారంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజ్
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్

**అచ్చంపేట, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 08:** అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ మాట్లాడుతున్న అచ్చంపేటలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిరంతరంగా అభివృద్ధి మిగతా 2లో..

### గిరిజన సహకార సంస్థ చైర్మన్‌ను సన్మానించిన

# గిరిజన నాయకులు



2



# ఏప్రిల్ 27న ఛలో వరంగల్

- బహిరంగ సభను విజయవంతం చేయాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

2

# అభివృద్ధిని చూసి ఓర్వలేక..

(మొదటిపేజీ తరువాయి..)

లక్ష్యంగా పనిచేస్తున్న మా నాయకుడి పై అనవసర ఆరోపణ చేస్తే ఊరుకోం అని అన్నారు. అచ్చంపేట ఆత్మగౌరవాన్ని 100 కోట్లకు తాకట్టు పెట్టిన నువ్వు అచ్చంపేట నియోజకవర్గం ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు అన్నారు. ఘోరమైన ఓటమి చెంది సంవత్సరం కాలం వరకు అచ్చంపేటనే వైపు చూడని నువ్వు ఈరోజు కార్యకర్తల సమావేశం పేరుతో వచ్చి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ పైన మరియు ఈ ప్రాంత అభివృద్ధి పైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నావు! గత 16 నెలల కాలంలో అచ్చంపేట ఎంతవరకు అభివృద్ధి జరిగిందో తెలుసుకోండి మాట్లాడాలి. మా నాయకుడు ఎమ్మెల్యే డా వంశీకృష్ణ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించలేని మానవ్వాతం లేని నువ్వు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావ్. అచ్చంపేటలో గత పది సంవత్సరాల్లో పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లిన అచ్చంపేటను తిరిగి ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనుల పేరుతో అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. 100 కోట్లకు అచ్చంపేట ఆత్మ గౌరవం తాకట్టు పెట్టిన గువ్వల బాలరాజ్ నువ్వు



అచ్చంపేట గురించి మాట్లాడడం సిగ్గుచేటు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఎప్పుడో నిన్న మీ టిఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి పడేశారు, స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో అచ్చంపేటలో మళ్లీ బయందోళన వాతావరణం ఇప్పటినుంచే కుట్రలు పన్నుతున్నావు.. ఎన్ని ప్రయత్నాలు చేసినా స్థానిక సంస్థల్లో ఒక్క సీటు కూడా బిఆర్ఎస్ పార్టీ గెలుచుకోలేదు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలందరూ కూడా సంతోషంగా ఉన్నారు అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా కార్యకర్తల సమావేశం పేరుతో మాట్లాడితే చూస్తూ ఊరుకోం.

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు మొదలైన వాటిపైన నీకు అవగాహన ఉంటే తెలుసుకొని మాట్లాడాలి నీవు అచ్చంపేటకు ఇన్ని రోజులు అద్దె బిడ్డే గా అవసరం ఉండి పనిచేసినవు కానీ ఈ అచ్చంపేట ప్రజలు స్థానిక నాయకత్వాన్ని కోరుకొని డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ని అధికం మెజార్టీతో గెలిపించారు.అదే స్ఫూర్తితో అదే స్థానిక ప్రజల ఆశీర్వాదంతో నిత్యం ప్రజల్లో ఉంటూ అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా ఆరోగ్యం కోల్కొని త్వరలోనే అచ్చంపేటలోకి చేరుకుంటాడు ఇక్కడ జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాడు. మరి కొద్ది రోజుల్లోనే ప్రజా జీవితంలోకి రాబోతున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్ దర్గా కమిటీ చైర్మన్ రఫీ మహబూబ్ అలీ, తిరుపతయ్య గౌడ్, ముత్యాలు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న ఛలో వరంగల్



నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 8:

ఏప్రిల్ 27 వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేకత విధానాలను వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని ఆయన అన్నారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ జెండాలు ఎగరేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలను, హైదరాబాదును నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం రుణమాఫీ చేసి చేతులు దులుపుతున్నారు.రైతులను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డి దక్కుతుందని ఆయన ఆయన ఎద్దేవా చేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## • జయప్రదం చేయండి: వేముల మారయ్య

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 8:

మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన రాష్ట్ర సదస్సు కార్యక్రమంలో వేముల మారయ్య మాట్లాడుతూ కార్మిక 4 లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ స్థలాలను పరిరక్షించాలి. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




# సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

(మొదటిపేజీ తరువాయి..)

సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని స్థానికులతో కలిసి సందర్శించారు. గ్రామాల్లో ప్రజలు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో, కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎవరైనా కుల వివక్ష చూపించడం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజు గంధం, ముమ్మాళ్ళపల్లి గ్రామస్తులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# గిరిజన సహకార సంస్థ చైర్మన్‌ను సన్మానించిన గిరిజన నాయకులు

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 08:

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ జిసిసి బ్రాంచ్ కు అకస్మికంగా వచ్చిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ కోట్నాథ్ తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎం ఏ రహీం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మరియు రాజేంద్రప్రసాద్ చెంచు నాయకులు శంకరయ్య గోపాల్ నాయక్ తదితరులు చైర్మన్ ను శాలువాతో సన్మానించారు అలాగే సమస్యలు గత 20 సంవత్సరాల నుండి టెంపరరీగా పనిచేస్తున్న వారిని చేయవలసిందిగా రిక్వెస్ట్ చేశారు అలాగే చైత్ర పౌర్ణమికి సలేశ్వరం జాతరకు మూడు రోజులే కాల వ్యవధి ఇస్తున్నందున తొక్కిసలాటల లో భక్తులు చనిపోతున్నారని ఈ యొక్క టైంను పది రోజులుగా పొడిగించాల్సిందిగా చైర్మన్ తిరుపతిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలు చేయాల్సిందిగా చెంచు నాయకులు కోరారు ఎప్పుడో కట్టిన డిఆర్ డిపోలు వర్షాలకు కురుస్తున్నాయని అలాగే డిఆర్ డిపోలను మరమ్మత్తులు చేయించాలని ఒకప్పుడు గిరిజన సహకారక సంస్థకు ఉన్న కీర్తిని గౌరవాన్ని మళ్లీ తీసుకురావాలని చైర్మన్ కోటాక్ తిరుపతి కి విజ్ఞప్తి చేశారు అలాగే రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావలసిన బెన్ఫిట్స్ తొందరగా ఇప్పించాలని గత పది సంవత్సరాల నుండి కొంత మందికి బిల్స్ ఇవ్వకుండా హెడ్ ఆఫీస్ నుండి ఇబ్బందులు పెడుతున్నారని చైర్మన్ విన్నవించారు మీరు చెప్పిన సమస్యల సమంజసముగా ఉన్నాయి కచ్చితంగా అధికారులతో సంప్రదించి న్యాయం చేస్తానని చైర్మన్ తిరుపతి తెలిపారు.

# కొన్నూరులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల







**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న, శివ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



## రఘు రామారావు అంత్యక్రియల్లో మాజీ మంత్రులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



రేవల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘు రామారావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి లు మంగళవారం మృతుడి స్వగ్రామమైన కేశంపేటకు వెళ్లి రఘు రామారావు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగం తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రావు మాజీ జెడ్పిటిసి భీముడు మాజీ ఎంపీపీ సేనాపతి మాణిక్యం, భాను ప్రకాష్ రావు, గౌడ నాయక్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.





## త్వరితగతిన అదనపు గదుల నిర్మాణం పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మదనాపూర్ మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులు, ఇతర సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులతో ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న నూతన తరగతి గదుల నిర్మాణంకు సంబంధించి వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకి టాయిలెట్స్ నిర్మాణం చేయాలని సూచించారు. తహసిల్దార్ అబ్రహం, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## "ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జడ్జీలు





**సీనియర్ సివిల్ జడ్జి సురేష్**

**అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి**

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 08**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సీనియర్ సివిల్ జడ్జి సురేష్ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి సందర్శించారు, మంగళవారం డివిజన్‌లోని ఈ సందర్భాన్ని పురస్కరించు కొని జడ్జి మాట్లాడుతూ వైద్యశాలలో ఉన్న అన్ని అధునాతనమైన పరికరాలను సౌకర్యాలను రోగులు ఉపయోగించు కోవాలని సూచించారు. వైద్యశాలలోని ప్రతి వార్డును సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా రోగుల బాగోగులను, వారికి అందే వైద్యం, మందులు, ఆహారం మొదలైన సౌకర్యాల గురించి సవివరంగా తెలుసుకొని రోగులు తమ తమ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని ఆ పరిశుభ్రతే సగం రోగాలను తగ్గిస్తుందని, స్వయంగా శుభ్రతను పాటించే విధంగా వారిని ప్రోత్సహించాలని, వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ జగదీశ్వరరావు, జిల్లా టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరిండెంట్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గేటు బహుకరణ

**దాత నల్ల ఎల్లారెడ్డి**

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08:**



మండలంలోని గుడిబండ తండా ప్రాథమిక పాఠశాలకు దాత చేయూత అందించాడు. మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పటేల్ గూడెంకు చెందిన నల్ల ఎల్లారెడ్డి పాఠశాలకు రూ. 25 వేల విలువచేసే ప్రధాన ద్వారం ఇనుప గేటును అందించారు. మంగళవారం పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట గేటును బిగించారు. గేటు లేకపోవడంతో ఆకతాయిలు పాఠశాల లోపలికి వచ్చేవారని, మంచి మనసుతో ఎల్లారెడ్డి గేటు అందించడంతో పాఠశాల కు రక్షణ ఏర్పడిందని హెచ్ఎం రావుల బుచ్చయ్య తెలిపారు. ఎల్లారెడ్డిని పాఠశాల సిబ్బంది, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, వీ ఓ అహల్య, ఉపాధ్యాయుడు వినీల్, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం

## -డీసీఓ ఎన్ వెంకటేశ్వర్లు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08**



పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని జిల్లా సహకార అధికారి (డీసీఓ) ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణంలోని విజయ పాలశీతలీకరణ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెలికట్ట శివారు ఆర్ డబ్ల్యూఎస్ భవనంలో అంతర్జాతీయ సహకార సంవత్సర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విజయ డైరీ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కె. శ్రావణ్ కుమార్ తో కలిసి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. పాడి రైతుల ఆదాయం పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పాడి పశువుల కొనుగోలు, బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాలతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు, డైరీ పార్లర్లు కల్పించేందుకు విజయ డైరీ చేయూత అందిస్తుందన్నారు. విజయ డైరీ డిడి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన పాలశీతలీకరణ కేంద్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, పాడి పశువులకు నాణ్యమైన దాణా ఉత్పత్తికి పటిష్టమైన కార్యచరణ చేపడుతున్నామన్నారు. విజయ డైరీ ఆధ్వర్యంలో మరిన్ని పార్లర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. విజయ డైరీ పై ప్రజలకు నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని తెలిపారు. పాల ఉత్పత్తి పెంచేందుకు సంఘాలు కృషి చేయాలని కోరారు. గేదె పాల సేకరణ ధరను రూ.3 పెంచుతున్నామని, ప్రతినెల మొదటి వారంలో బిల్లులు చెల్లించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం మేనేజర్ బారి వెంకటనారాయణ, ఆయా గ్రామాల సొసైటీల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, మధు, సుధాకర్ రెడ్డి, సుజాత, పాడి రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గమ్మ, పండుగ వేడుకలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08**

రాజా మాన్ సింగ్ తండాలో దుర్గమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మ పండుగకు విచ్చేసిన మండల అధ్యక్షులు సురేష్ కు గ్రామ కాంగ్రెస్‌నాయకులు,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్ ,మండల సీనియర్ నాయకులు, పన్నీరు, ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, మాజీ ఎంపీటీసీ సోమన్న, నాయకులు సూదగాని రాంబాబు, కనుకుంట్ల నరేష్, సలిదండి సుధాకార్, పాల్గొన్నారు.



# దాహార్తి తీర్చడం అభినందనీయం

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08**

వేసవికాలంలో బాటసారిగా దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఉపసర్పంచ్ రామలింగం అన్నారు. మంగళవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో దాతల సహకారంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటుకు తమ వంతు ఎల్లప్పుడు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెయిన్ కోఆర్డినేటర్ %జీ% శైలజ, %ఎ% శోభారాణి, %=% అనిత్ రెడ్డి, పుల్లయ్య గౌడ్ వీరస్వామి, దశరథ, రాములు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత గల విత్తనాలు ఎంచుకోవాలి



**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08:**

నాణ్యత గల విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు సాధించాలని ఏఓ స్వామి నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఉప్పర గూడెం గ్రామంలోని అవుతాపురం క్లస్టర్ పరిధిలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పత్తి విత్తన సాగులో ముందస్తు సాగు ప్రణాళికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేసుకొని, రసీదు తప్పకుండ తీసుకోవాలని సూచించారు. దళారులను మద్య వర్తులను నమ్మి మోస పోవద్దని చెప్పారు. పత్తి బీటీ మూడో రకం విత్తనాలను సాగు చేయొద్దన్నారు. అలాగే వరి పంటకోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు విశ్వశాంతి, రాజు, యశస్విని పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి . గంగిశెట్టి నాగరాజు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిది ఆర్ భరత్ ఏప్రిల్ 08**



ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని బిజెపి నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి నాగరాజు పిలుపునిచ్చారు. బిజెపి అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందని, రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా సంబరాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించాం, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టే దిశగా వెళ్తున్నట్లు స్పష్టం చేశారు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేసారు, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పార్టీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు మరియు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాంగ్య నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్, రాంచంద్రయ్య, రంగినేని రవీందర్, తేజస్విని, చందులాల్ చౌహాన్, శివ చంద్ర, గోలి రేనయ్య, బయ్యా రాజు,పోల శ్రీనివాస్, అశోక్, జానకిరాములు, భాస్కర్, అభినవ్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 08:**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేద్రాలు ఎంతో తోడ్పడుతాయని జన వికాస కోఆర్డినేటర్ రమ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో బాల వికాస అనుబంధ సంస్థ జననికాస ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడారు. దాత బొమ్మెర స్వప్న నాగేష్ సాకారంతో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని వేసవి పూర్తి అయ్యేంత వరకు వారు మినరల్ వాటర్ను సప్లై చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాకనాటి రామకృష్ణా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బాల వికాస సభ్యులు సరిత, స్థానికులు విజయ, నాగమ్మ, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

